# వృద్ధనారీ...

## చల్లా సుబ్రహ్మణ్యం

రా మబ్రహ్మం ఓ క్షణం ఉపన్యాసం ఆపి సభంతా చూశాడు.

ఆయనూహించినట్టు చప్పట్లతో ఆ ఆడిటోరియం దద్దరిల్లిపోలేదు.

'ఛ... విలువలు పడిపోతున్నాయి... ఎప్పుడు ఏ డైలాగ్‌కు చప్పట్లు కొట్టాలో కూడా తెలీని పాఠ ప్రజలు...''

అనుకుని విరాగ్గా తన ఉపన్యాసాన్ని ప్రారంభించాడు

''అంచేత నేను ఖచ్చితంగా చెప్పేదేవిటంటే సాహిత్యంలోనేకాదు సమకాలీన సమాజంలో అన్ని విలువలూ పడిపోతున్నాయి తగ్గిపోతున్నాయి — జారిపోతున్నాయి. ముఖ్యంగా సాహిత్యాన్ని తీసుకుంటే ప్రస్తుతం వస్తున్న నవలగానీ కథగానీ కవితగానీ చదివితే...'' ఆయన కంఠం గద్గదమైంది. గొప్ప నాటకీయంగా గంభీరంగా అన్నాడు.

''తల్లీ సరస్వతీ... ఈనాటి ఈ సాహితీ కీచకుల దౌర్జన్యానికి బలై ఎంత హీనంగా బతుకుతున్నావమ్మా.. ''

> **విస్కీ సిప్‌చేసి రామబ్రహ్మంవేపు ఆరాధనగా చూస్తూ అన్నాడు చక్రపాణి. మూడో క్లాసు వరకు చదువుకుని చక్కగా వడ్డీ వ్యాపారం చేసుకునే చక్రపాణిని గొప్ప నవలా రచయితగా చేసింది రామబ్రహ్మమే. అంతేకాదు ......**

మరోసారి సభంతా కలయచూశాడు. రెండు చేతులు కలిసి చేసే చప్పుడు ఎక్కడా వినిపించలేదు.

''ఇంత దారుణంగా విలువలు పడిపోయాయని ఊహించలేదు... కంట్రీ బ్రూట్స్...'' అసహనంగా అనుకుని చెప్పసాగాడు.

''ఒకప్పుడు మల్లెపూలతో సన్నజాజులతో — కస్తూరీ గంధంతో పరిమళించిన సాహిత్యం ఈరోజు శవాలతో హత్యలతో క్షుద్రశక్తులతో — పరిశోధనలతో చవకబారు హాస్యం వెకిలి శృంగారంతో కంపుకొట్టడానికి కారణం ఎవరు?''

ఆవేశంగా అరిచాడు.

''ఏంది బామ్మర్దీ ఆ ముసలాడు తిడుతోంది మనల్ని కాదుగదా!'' వేదికమీద ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే భయంగా కుర్చీలో కదిలి పక్కనున్న బావమరిది నడిగాడు.

''మనల్నిగాదులే బావా... ఎగస్పార్టీ వోళ్లని...''

రామబ్రహ్మం మాటలు ఒక్కటీ అర్థంగాని బావమరిది విరాగ్గా అన్నాడు.

''అట్టనా... మరయితే చప్పట్లు కొట్టు నాయాల్ది... ''

రెట్టించిన ఉత్సాహంతో చప్పట్లు కొట్టాడు ఎమ్మెల్యే. మొహమాటానికి చప్పట్లు కొట్టారు జనం. రామబ్రహ్మం రెచ్చిపోయాడు.

''మన ఎమ్మెల్లేగారికున్న సాహితీ పరిజ్ఞానం — అభిమానంలో లక్షోవంతు నేటి ఈ కమర్షియల్ రచయితలకుంటే మన తెలుగు సరస్వతికి ఇంత దుర్గతి పట్టేదికాదు'' అన్నాడు.

''సరస్వతెవరు? కొంపదీసి గెస్ట్‌హౌస్‌లో నేను రేప్ సేసి సంపేసిన పంతులమ్మకాదుగదా'' అనుమానంగా అన్నాడు ఎమ్మెల్లే.

''అబ్బ... పెతిదానికే అట్టా బయపడమాక. సరస్వతంటే సినిమా యాక్టర్లే...'' విరాగ్గా అన్నాడు బావమరిది.

''అందుకే కమర్షియల్ రచయితలను సూటిగా అడుగుతున్నాను మీ రాతలన్నీ కేవలం డబ్బుకోసం కాదూ!?... హూ... సాహితీ విలువల్ని కాపాడ్డానికనీ — ఆంధ్ర సరస్వతికి సాహితీ నీరాజనాలర్పించడానికనీ మీ గుండెమీద చెయ్యేసుకుని చెప్పగలరా?'' ఆవేశంగా అన్నాడు రామబ్రహ్మం. ఆ తర్వాత చిన్నగా నవ్వి అన్నాడు.

''ఎందుకంటే మీరు చేస్తోంది మహాపాపమని మీ ఆత్మలకు తెలుసుగనక. ఓ చలిరాజు - గోపీచంద్; ఓ కొడవటిగంటి — శ్రీపాద; ఓ విశ్వనాథ — తిలక్ ఏరి? ఏరి వీరంతా? ఎక్కడున్నారు? ఏమైపోయారు?''

''స్వర్గంలో వున్నారు...'' సభలో ఎవరో అరిచారు.

''హు... స్వర్గంలో వున్నా వారికి సుఖంలేదు. ఈ సాహిత్యాన్ని చూసి నిర్విరామంగా కన్నీరు కారుస్తూనే వుంటారు'' విరాగ్గా అన్నాడు రామబ్రహ్మం. ప్రేక్షకుల్లో ఎవరో పెద్దగా ఆవులించారు.

రామబ్రహ్మం ఓ ప్రముఖ పక్షపత్రికలో చాలాకాలం సంపాదకుడిగా పనిచేసి ఈ మధ్యనే రాజీనామా చేశాడు. ఆ ఆనందాన్ని పురస్కరించుకుని ఒక ప్రభుత్వోద్యోగుల సాంస్కృతిక సంస్థ ఆయనకు సన్మానం తలపెట్టి ఈ సభ ఏర్పాటు చేశారు.

ఓ అరగంట అలా మాట్లాడి ఉపన్యాసం ముగించాడు రామబ్రహ్మం.

ఆ తర్వాత ఎమ్మెల్లే మాట్లాడాడు.

ఆ తర్వాత సన్మానం ముగిసింది.

ఆ తర్వాత జనమంతా హాయిగా నిట్టూర్పుతూ బయటికొచ్చారు.

''అబ్బ... అదరగొట్టేశారు గురూగారూ...''

విస్కీ సిప్ చేసి రామబ్రహ్మంవేపు ఆరాధనగా చూస్తూ అన్నాడు చక్రపాణి. మూడో క్లాసువరకూ చదువుకుని చక్కగా వడ్డీ వ్యాపారం చేసుకునే చక్రపాణిని గొప్ప నవలా రచయితగా చేసింది రామబ్రహ్మమే. అతనే కాదు. అక్కడున్న నలుగురూ రామబ్రహ్మం సంపాదకత్వంలో రచయితలుగానో — కవులుగానో — సమీక్షకులుగానో గుర్తింపుపొందిన వారే.

''లేకపోతే ఏవిటోయ్ ! అలాలు నేర్చిన ప్రతి వెధవా రచయితగా మారి డబ్బు సంపాయిస్తుంటే ఇక సాహితీ విలువలకు స్థానమెక్కడ?''

రెండో పెగ్ కొట్టి విద్విలాసంగా అన్నాడు రామబ్రహ్మం.

సన్మానం తర్వాత ఆయన శిష్యులు ఓ హోటల్లో పార్టీ అరేంజ్ చేశారు.

''అన్నట్టు గురూగారూ... రవిచంద్ర సీరియల్ ప్రారంభమైంది చూశారా?'' అడిగాడు కవి.

''ఆహా.. చూశాను. ఓపెనింగ్ వాడి బొందలా వుంది. సరైన ఎత్తుగడలేదు. పద ప్రయోగం తెలీదు... అద్సరేగానీ... పాతికేళ్ళక్రితం నేను రాసిన 'పడమటి సూర్యుడు' తెలుసుగా! అదీ నవలంటే...''

''ఇక చెప్పకండి గురూగారూ... ఆ నవలా విలువలు తల్చుకుంటుంటే ఇప్పటికీ ఏదో అనిర్వచనీయపూర్వ అద్వితీయానంద నందనవనంలో డోలలాడుతున్నట్లే వుంటుంది. నిజం చెప్పాలంటే ఆ నవలకి కనీసం జ్ఞానపీఠ్ అవార్డు రావల్సింది... హు... లేదుగురూగారూ... లేదు ... ప్రతిభకు గుర్తింపులేదు.''

బాధగా నిట్టూర్చాడు చక్రపాణి.

అంతలో తలుపు కొట్టిన శబ్దం—

''ఎవరై వుండచ్చబ్బా...'' అన్నాడు దిబ్బకవి.

ఎందుకైనా మంచిదని బాటిల్, గ్లాసులూ మంచంకింద సర్దేసి వెళ్ళి తలుపు తీశాడు చక్రపాణి.

అంతే! షాక్‌తో చూస్తుండిపోయారంతా.

అద్భుతమైన అందం ఆమెది.

రక్తం రంగు స్లీవలెస్ బ్లౌజ్ — అదే రంగు చీరతో — మల్లెపూలు పెట్టుకుని — సమ్మోహనంగా నిల్చున్న



ఆమెని కన్నార్పకుండా చూస్తున్నాడు రామబ్రహ్మం.

"లోపలికి రావచ్చా...?"

గండుకోయిల కూజితంలా వినిపించిందామె స్వరం. కళ్ళలో ఏదో అనిర్వచనీయమైన గ్రేస్ — నిలబడ్డ తీరులో ... ఠీవి—

"రండి..." కంగారుగా అన్నారందరూ.

ఆమె హుందాగ్గా నడుచుకుంటూ వచ్చి సోఫాలో కూర్చుంది విమర్శకుడు లేచి తలుపేశాడు.

"విస్కీ తాగుతూ ఆపేశారేం?" అంది ఆ గదిని పరిశీలిస్తూ అంతా ఉలిక్కిపడ్డారు.

"ఫరవాలేదు. కానివ్వండి. మీరు అవసరమనుకుంటే నేను కూడా... జస్ట్ కంపెనీకోసం... ఓ పెగ్ తాగుతాను" అంది నవ్వుతూ.

వెంటనే సీసాలు — గ్లాసులూ బయటికొచ్చాయి. వక్రపాణి గ్లాసు ఆమెకందించాడు. తనను వెదుక్కుంటూ ఈ టైంలో వచ్చిందంటే గ్యారంటీగా తన అభిమాని అయుంటుందనుకుంటూ

"చెప్పండి — మీ పేరేంటి?" హుందాగా — గంభీరంగా అడిగాడు రామబ్రహ్మం.

ఆమె అందరినీ ఓ క్షణం చూసి నవ్వి అంది —

"సరస్వతి"

"ఐసీ... పడమటి సూర్యుడు చదివావా?" ఆమెను చదివేస్తూ అడిగాడు రామబ్రహ్మం.

"చదివాను"

"ఎలా వుంది?" చిద్విలాసంగా సిగరెట్ వెలిగించి అన్నాడు.

"పరమ చెత్తగా వుంది" అదే నవ్వుతో అంది.

రామబ్రహ్మం పెదాలమధ్య సిగరెట్ జారిపోయింది

"ఏవిటీ నీ ఉద్దేశ్యం?" కోపంగా అన్నాడు సమీక్షకుడు.

"నా అభిప్రాయం చెప్పాను. దానికింత కోపమెందుకు?" ఆమె చిరునవ్వు చెదరలేదు.

"అంటే ఇప్పుడొస్తున్న చెత్త సాహిత్యమంతా అద్భుతంగా వుందనా నీ అభిప్రాయం?" అరిచాడు రామబ్రహ్మం.

"అది నీకు చెత్త కావచ్చు. నాకు బాగానే వుంది" అంది.

"ఏయ్ ! నువ్వెవరు?... అసలిక్కడికెందుకొచ్చావ్?" కవి శార్దూలం గర్జించింది.

"మీ కళ్ళు తెరిపించడానికి" అందామె.

అంతా ఉలిక్కిపడ్డారు. విస్కీ సిప్ చేసి చిన్నగా నవ్వి రామబ్రహ్మాన్ని చూస్తూ అంది.

"నేను సరస్వతిని. ఇందాక సభలో తెలుగు సరస్వతిని ఈనాటి కమర్షియల్ రచయితలు అవమానిస్తున్నారని బాధపడ్డావు చూడు... ఆ సరస్వతిని నేనే...!" షాక్‌తో చూస్తున్నారంతా. రామబ్రహ్మానికి వెంటనే ఆమె తలవెనుక వెలుగు చక్రం కనిపించింది. ఛప్పున చేతులు జోడించి భయంగా అన్నాడు.

"అయితే ఈ వేషమేవిటి తల్లీ... ఈ స్లీవ్‌లెస్ ఏంటి? ఆ జుట్టు కత్తిరింపులేంటి?

విస్కీ తాగడమేవిటి? ఏంటీ తల్లీ ఈ అపచారం?" సరస్వతి చిన్నగా నవ్వింది.

"భగవంతుడు ఒక్కో యుగంలో ఒక్కో రూపంలో జన్మిస్తాడని మీరంతా నమ్ముతారు కదా! ఆనాడు శ్రీరామచంద్రుడు దేవుడైయుండి అడవులవెంట, అంబులపొదితో, తిండిలేక తిరగడాన్ని ఊహించగలమా? అలాగే ఈ కాలానికి తగ్గట్టు ఈ వేషంలో వచ్చాను తప్పా...?" అంది.

ఎవరూ మాట్లాడలేదు.

"రామబ్రహ్మం... ఇప్పటి రచయితలంతా వ్యాపార ధోరణిలో పడిపోయి సాహిత్యాన్ని భ్రష్టుపట్టిస్తూ నన్ను అవమానిస్తున్నారని కదూ క్షోభపడ్డావ్! కానీ ఒక్క విషయం ఆలోచించు. మీ తాత ముత్తాతలు పిలకలు పెట్టుకునేవారు — నువ్వు క్రాఫ్ చేయించుకున్నావ్ నీ కొడుకు సంజయదత్ హెయిర్‌స్టైల్లో తిరుగుతున్నాడు, సాంప్రదాయం పేరుతో ఇప్పుడు నీ కొడుకుని పిలకపెట్టుకోమంటే వింటాడా?" అడిగింది.

"వినడు... తంతాడు కూడా..." దిగులుగా అన్నాడు రామబ్రహ్మం.

"ఎందుకో ఆలోచించు — మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అన్నీ మారుతున్నప్పుడు ఒక్క సాహిత్యం మాత్రం మారకుండా వుండాలని ఎలా అనుకుంటావ్? గతంలో రచయితల్లా ఇప్పటి రచయితలు రాయడంలేదని బాధపడడంలో అర్థంలేదు. ఫరెగ్జాంపుల్ — నన్ను చూడు మోయలేనన్ని నగలు — కిరీటం — అవన్నీ తీసేసి ఇంత మోడరన్‌గా ఎందుకు మారాను? పరిణామక్రమంలో మార్పు తప్పదు. కమర్షియలైజేషన్ అనేది ఎప్పుడూ వున్నదే రామబ్రహ్మం.... నువ్వు ఎడిటర్‌గా చేసేప్పుడు అక్షరమాల తెలీనివాడికి అవార్డులిప్పించలేదూ? దాన్నేమంటారు మరి?"

తేలు కుట్టిన దొంగల్లా ఒకర్నొకరు చూసుకున్నారంతా.

"వర్తమానంలో వేగాన్నందుకోలేక గతాన్ని తలుచుకుని బాధపడే నీలాంటి సూడో మేధావులే నా ప్రథమ శత్రువులని మర్చిపోకు. పాతికేళ్ళ క్రితం నువ్వు రాసిన 'పడమటి సూర్యుడు ఎప్పుడో అస్తమించాడు. వర్తమానాన్ని చూడు రామబ్రహ్మం... ఉదయిస్తున్న సూర్యుణ్ణి చూడు. నీ అహాన్ని తృప్తిపరుచుకోవడంకోసం సాహిత్యాన్ని వెనక్కి తిప్పాలని ప్రయత్నించకు. పురోగమనాన్ని ఆపకు."



## లైవ్ షో

"ఆ రామారావు చచ్చిపోతే ఆయన పెళ్ళానికి లేనిబాధ నీకెందుకే?"

"అదేంమాటండీ? నేనిన్నాళ్ళు జీవించింది ఆయనకోసమే కదండీ" అంటూ ముక్కు చీదింది మీనాక్షి.

—పల్లి సాల్మన్ రాజ్ (నల్లగొండ)

"కానీ తల్లీ... విచ్చలవిడి శృంగారం — సెక్స్ హింస ఇవన్నీ సాహిత్యంలో భాగమేనంటావా?" నెమ్మదిగా అడిగాడు రామబ్రహ్మం.

"కాదు రామబ్రహ్మం... ఆనాటి సాహిత్యంలో కూడా అపశ్రుతులున్నాయి. మంచితోపాటు చెడు ఎప్పుడూ వుంటుంది. చెడుని వేరుచేసి మంచిని చూడ్డానికి ప్రయత్నించు. ఉదాహరణకి చలం రాసిన సరికొత్త నవల చూడు. అందులో వేదాంతం వుంది. శృంగారం వుంది. అన్నిటికీ మించి... జీవితం వుంది. పురాణ గ్రంథాలు, వేదాంత శాస్త్రాలూ చదవలేని సామాన్య పాఠకులకు అతని రచనలు ఎంత ఉపయోగపడతాయో ఆలోచించు. అతని రచనలు అద్భుతంగా వుంటాయని నీ మనస్సుకి తెలుసు. కానీ ఒప్పుకోడానికి నీ 'ఇగో' అడ్డొస్తోంది. జనం అతనికి జేజేలు పలకటం భరించలేక నెగెటివ్ ప్రచారం మొదలుపెట్టావ్!" అంది సరస్వతి నవ్వుతూ — తన తప్పు తెలుసుకున్న రామబ్రహ్మం.

"తల్లీ... క్షమించు..."

అంటూ ఆమె పాదాలు తాకబోయాడు.

ఐట్

అప్పటికే సరస్వతి మాయమైపోయింది!!

ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు రామబ్రహ్మం.

"ఏంటి గురూగారూ... రెండో పెగ్గుకే అవుటయిపోయారు...?" అంటూ గ్లాసందించాడు సమీక్షకుడు సమీర్.

"ఏవిటీ...? నేను మందెక్కువై అవుటవడమా... ఇంపాజిబుల్... మరో పధ్నాలుగు పెగ్గులు కొట్టినా చలించను... రబ్బాల్..."

ఒక్క గుక్కలో గ్లాసు ఖాళీ చేసి నిద్రలోకి జారుకున్నాడు రామబ్రహ్మం.


* *

అంకితం:

సాక్షాత్తూ సరస్వతీదేవిచేత స్లీవ్‌లెస్ వేయించి, విస్కీ తాగించేలా సాహిత్య విలువలు పడిపోయాయని బాధపడే మేధావులకు.

భక్తితో
రచయిత

* * *






## నా కళ్ళు

"తనను పూర్తిగా లాగేసుకునే శక్తి తన భర్త కళ్ళల్లో వుందంటుంది కిమీ!

అబ్బా! అంతగా ఆకర్షించుకునే ఆ కళ్ళు ప్రత్యేకత ఏమిటట?

"శంతను కళ్ళు అచ్చు నావిలా వుంటాయి. అందుకే కామోసు—" అంటూ మురిసిపోతుంది కిమి!

ప్రేమంటే నాలుగు కళ్ళు రెండవటమే మరి!

—స్టార్